ప్రజాశక్తి

ఆదివారం 7 ఏప్రిల్ 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



శింగరాయకొండ వచ్చిన సిఎం జగన్‌ను కలిసిన మంత్రి సురేష్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

సిఎం జగన్‌కు ఘనస్వాగతం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' కార్యక్రమానికి ఆదివారం హాజరయ్యేందుకు శనివారం రాత్రి నెల్లూరు జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకి విచ్చేశారు. జాతీయ రహదారి మీదుగా శనివారం రాత్రి కొండపి నియోజకవర్గంలోని శింగరాయకొండ మండలానికి వచ్చారు. జాతీయ రహదారి పరిధిలోని బాలాజీనగర్ వద్ద మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్చిని చూపించారు. జాతీయ రహదారి నుంచి భారీ స్వాగతంతో కనుముల్ల మీదగా కందుకూరుకి వెళ్లారు. శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని ప్రజలకు అభివాదం చేసుకుంటూ వెళ్లారు.

పశ్చిమ ప్రాంతమే కీలకమా.?

- మొన్న చంద్రబాబు..
- నేడు సిఎం జగన్
- పశ్చిమ పర్యటనలతో
- వేడెక్కుతున్న
- ఎన్నికల ప్రచారం



దర్శిలో సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రెండు పార్టీలకూ ఇప్పుడు పశ్చిమప్రాంతమే కీలకంగా మారింది. పట్టు నిలుపుకునేందుకు వైసిపి.. పట్టు సాధించుకునేందుకు తెలుగుదేశం ఈ ప్రాంతంపైనే దృష్టి సారించాయి. రెండు పార్టీల అధినేతలు ఇద్దరూ ఈ ప్రాంత నియోజకవర్గాల్లో పర్యటనలు రాజకీయ ప్రాధాన్యతలను విదితం చేస్తున్నాయి. కోడ్ వచ్చాక తెలుగుదేశం అధినేత చంద్రబాబు మార్కాపురంలో తొలిసారిగా ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఇప్పుడు సిఎం జగన్ మేమంతా సిద్ధం పేరుతో చేపట్టిన బస్సు యాత్ర కూడా కనిగిరి, మార్కాపురం నియోజకవర్గాలతో అనుసంధానం అయ్యేలా రూటు రూపొందించారు. కందుకూరు, కొండపి, కనిగిరి, మార్కాపురం, దర్శి నియోజకవర్గాలలో ఆయన బస్సుయాత్ర కొనసాగుతోంది. శనివారం రాత్రికి పొన్నలూరు సమీపంలో బస చేసిన ఆయన ఆదివారం ఉదయం నుంచి కనిగిరి నియోజకవర్గం ద్వారా బస్సు యాత్ర కొనసాగుతోంది. దొనకొండ అడ్డరోడ్డు వద్ద బహిరంగసభ నిర్వహిస్తున్నారు. ఇప్పుడు వైసిపి అభ్యర్థులు అందరూ సిఎం జగన్ పర్యటన ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. పార్టీల అధినేతలు ఇద్దరూ ఇప్పుడు పశ్చిమానే దృష్టి సారించారు. దీంతో రాజకీయంగానూ ఎన్నికల వేడి పెరుగుతోంది. చంద్రబాబు పశ్చిమ ప్రాంతంపై దృష్టి సారించారు. గిద్దలూరు, మార్కాపురం, వైపాలెం నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఉంది. అక్కడ అభ్యర్థులపై వ్యతిరేకతతోనే మార్పులు చేశారని భావించిన తెలుగుదేశం ఇక్కడ గట్టిగా దృష్టి పెట్టింది. ఎంపీ మాగుంట కూడా పార్టీ మారడంతో సామాజిక మార్పులు ఉంటాయనే ఆశతోనే తెలుగుదేశం ఈ ప్రాంతంపై దృష్టి పెట్టింది. మార్కాపురం జిల్లాను ప్రకటించారు.

వెలిగొండ నిర్వాసితుల విషయం తెరపైకి తెచ్చారు. చంద్రబాబు మార్కాపురం సభలో ఈ విషయాలను ప్రస్తావించారు. ఇప్పుడు సిఎం జగన్ కూడా పశ్చిమానే బస్సుయాత్రకు శ్రీకారం చుట్టారు. ఎందుకంటే ఇప్పటికే అంటే గతంలో గెలిచిన ఈ స్థానాలను తిరిగి నిలబెట్టుకునేందుకు ▶ 2లో

వడదెబ్బ బారిన పడొద్దు..

జిల్లా వైద్యాధికారి విజయమ్మ



మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ విజయమ్మ

ప్రజాశక్తి-బాపట్ల

జిల్లాలో ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి ఎస్.విజయమ్మ సూచించారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రోజురోజుకూ ఎండ వేడిమి పెరుగుతున్న కారణంగా ప్రజలు ఉదయం 11 గంటల నుండి మూడు గంటల వరకు బయట తిరగరాదన్నారు. అత్య వసర పరిస్థితుల్లో బయటికి రావాల్సి వస్తే తప్పనిసరిగా తలకు టోపీ, గొడుగు ఉపయోగించాలన్నారు. చెవులకు వేడి గాలి తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వేసవికాలంలో ఎక్కువగా మంచినీళ్ళు, మజ్జిగ, కొబ్బరి నీళ్ళు, నిమ్మరసం, గ్లూకోజ్ లాంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలన్నారు. మాంసాహార వినియోగం తగ్గించాలన్నారు. వీలైనంత వరకు కాటన్ దుస్తులు ధరించాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వారిని చల్లని నీడ గల ప్రదేశానికి చేర్చి.. చల్లని నీటిలో ముంచిన గుడ్డతో శరీరం తుడవాలన్నారు. వీలైనంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓఆర్ఎస్ కార్నర్ ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు.



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన పార్టీలను ఓడిద్దాం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

8లో ▶

ప్రాణాలు బలిగొన్న ఈత సరదా..

నీటి కుంటలో మునిగి..ఇద్దరు యువకులు మృతి



పత్తి వెంకటేశ్వర్లు, మన్నెం వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-దొనకొండ

స్నేహితులతో సరదాగా ఈతకు వెళ్లి నీటి కుంటలో మునిగి ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన మండలంలోని పెద్దగుడిపాడు గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలంలో శనివారం జరిగింది. మండలంలోని ఇండ్లచెరువు గ్రామానికి చెందిన యువకులు ఇటీవల ఆ ప్రాంతానికి ప్రతిరోజూ ద్విచక్రవాహనాలపై ఈతకు వెళ్తున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన వరుసకు బావాబామ్మర్దులైన పత్తి వెంకటేశ్వర్లు (20), మన్నెం వెంకటేశ్వర్లు(25) ఇద్దరూ ఈతకు వెళ్లారు. అందరూ ఈత కొడుతుండగా ఈత రాని పత్తి వెంకటేశ్వర్లు తాడు కట్టుకొని నీళ్లలోకి దిగాడు. అకస్మాత్తుగా తాడు తెగి నీళ్లలో మునిగి కనిపించకుండా పోయాడు. మిగిలిన యువకులు ఆందోళనకు గురై అందరూ గట్టుపైకి వచ్చేశారు. మునిగిపోయిన పత్తి వెంకటేశ్వర్లును వెతికే క్రమంలో మన్నెం వెంకటేశ్వర్లు కూడా నీళ్లల్లో మునిగి కనిపించకుండా పోయాడు. స్థానికులు సమాచారాన్ని గ్రామస్తులకు, బంధువులకు తెలిపారు. గ్రామస్తులు నీటిలో గాలించగా ఇద్దరూ మృతిచెంది ఉన్నారు. రెండు మృత దేహాలనూ గ్రామానికి తరలించారు. సమాచారం అందుకున్న ఎఎస్సై శ్రీనివాసరావు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇండ్లచెరువులో విషాదం

ఇద్దరు యువకుల మృతితో ఇండ్లచెరువు గ్రామం శోక సంద్రంలో మునిగిపోయింది. గ్రామానికి చెందిన పత్తి వెంకట నారాయణ, సాలమ్మలకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఏకైక కుమారుడు పత్తి వెంకటేశ్వర్లు మృతితో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. మన్నెం కోటయ్య, పుల్లమ్మలకు ఏకైక కుమారుడు మన్నెం వెంకటేశ్వర్లు. మన్నెం వెంకటేశ్వర్లు మృతితో తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరితరమూ కాలేదు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

సి-విజిల్ సమస్యలు..

95 శాతం పరిష్కారం

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సి-విజిల్ యాప్‌లో వస్తున్న ఫిర్యాదులలో 95 శాతం పైగా కేసులను 100 నిమిషాల లోపే పరిష్కరిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ వివరించారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికలకు సంబంధిత అంశాలు, కేసులపై సమీక్షించారు. ప్రకాశం భవనం నుండి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 5036 ఫారమ్-6 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందని, వీటిని సత్వరమే క్లియర్ చేస్తామని తెలిపారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకష్ణ, డిఆర్‌ఒఆర్. శ్రీలత, పోస్టల్ బ్యాలెట్స్ జిల్లా నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పశ్చిమ ప్రాంతమే కీలకమా.?

(మొదటిపేజీ తరువాయి)

సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. కొండపిలో మంత్రి ఆదిమూలపు సురేష్ పోటీ చేస్తున్నందున ఆయన నియోజకవర్గం కూడా కలిసేలా బస్సుయాత్ర ఉంది. దొనకొండ అడ్డరోడ్డు వద్ద జరిగే సభకు పశ్చిమప్రాంత నియోజకవర్గాల నుంచే సమీకరణ చేస్తున్నారు. అభ్యర్థులు అందరూ సమావేశాలు పెట్టి సమీకరణపై కేంద్రీకరించారు. భారీ సమీకరణ దిశగా సన్నాహాలు చేస్తున్నారు. పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి బాలినేని తదితరులు సిఎం బస్సుయాత్రను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఏర్పాట్లు పరిశీలించారు. అభ్యర్థులతోనూ మాట్లాడుతూ విజయవంతం చేసేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని కోరారు. సిఎం జగన్ బస్సుయాత్ర పశ్చిమప్రాంత నియోజకవర్గాల్లో ఆ పార్టీ అభ్యర్థులకు మేలు చేస్తుందని భావిస్తున్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

దర్శి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 7వ తేదీన దర్శి మండలం, వెంకటాచలంపల్లి వద్ద బస చేసే ప్రదేశాన్ని ఏర్పాట్లను ఎస్పీ గరుడు సుమిత్‌సునీల్ పరిశీలించారు. శనివారం సాయంత్రం స్థానిక డీఎస్పీ అశోకవర్ధన్‌రెడ్డి, ఏఎస్‌పి నాగేశ్వరరావు, స్థానిక సీఐ షమీముల్లాతో కలిసి ఏర్పాట్లను ఎస్పీ పర్యవేక్షించారు. రాత్రికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇక్కడే బస చేస్తున్న సందర్భంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కనిగిరి ఆర్‌డిఓ జాన్ ఇర్విన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

మండల పరిధిలోని దిగువమెట్ట చెంచుగూడెం గిరిజనులకు ఓటు హక్కు వినియోగం శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి.రవీంద్రారెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో గిరిజనులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం గూడెంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు సందర్శించి రోగులు, బాలింతలు మహిళలు వద్దులకు మందులు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ స్పెషల్ అధికారి నాగేశ్వరరావు, గిరిజన పాఠశాల ఉపాధ్యాయుడు రంగస్వామి, మెడికల్ ఆఫీసర్ మానస పాల్గొన్నారు.

భైరవకోనను సందర్శించిన గుణలక్ష్మి

సిఎస్.పురం : విజయవాడ ఎండోమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ కె.గుణలక్ష్మి తమ కుటుంబ సమేతంగా శ్రీ భైరవేశ్వర స్వామిని, త్రిముఖ దుర్గాదేవి అమ్మవారిని, నగరేశ్వర స్వామిని శనివారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి ఆధ్వర్యంలో వారికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

దేవరపల్లి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - చీరాల

రంజాన్ మాసం సందర్భంగా స్థానిక పెద్ద మసీదులో కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి దేవరపల్లి రంగారావు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శనివారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మసీదులో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో రంగారావు పాల్గొన్నారు.

చేతుల శుభ్రతతో ఆరోగ్యం పదిలం

యర్రగొండపాలెం : చేతుల శుభ్రతతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని సార్డ్స్ సంస్థ జిల్లా మేనేజర్ లక్ష్మి తెలిపారు. డేటాల్ బానేగా స్వస్థా ఇండియా కార్యక్రమంలో భాగంగా స్థానసిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేతులు శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై శనివారం అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులకు చేతుల శుభ్రతపై డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, సార్డ్స్ బాల ప్రకాశం ప్రాజెక్టు ఎపిఎం మరియబాబు పాల్గొన్నారు.

బస్సు లేక విద్యార్థుల ఇక్కట్లు

ప్రజాశక్తి-కురిచేడు

విద్యార్థుల సౌకర్యార్థం గతంలో గంగదొనకొండ నుంచి పొట్లపాడు హై స్కూల్‌కు ఆర్‌టిసి బస్ సర్వీసు ఉండేది. ఇటీవల ఆ బస్సును నిలుపుదల చేశారు. ఈ విషయం గురించి ప్రజాశక్తి పత్రికలో పలు కథనాలు వచ్చాయి. దీంతో స్పందించిన జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆర్‌టిసి రీజినల్ మేనేజర్‌తో మాట్లాడి పాఠశాలల వేళలో విద్యార్థుల సౌకర్యం కోసం ఐదు నెలల క్రితం ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించారు. గత మూడు రోజులుగా ఆ బస్సు సౌకర్యం నిలుపుదల చేవారు. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండలోనే నడుచుకుంటూ పాఠశాలకు వెళ్తున్నారు. ఈ విషయం గురించి పొదిలి డిపో మేనేజర్ సుందరావును వివరణ కోరగా మీటింగ్‌ల కోసం బస్సు సర్వీసులు రద్దు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగానే స్కూల్ బస్ కూడా రద్దు చేశామని, మీటింగ్‌లు పూర్తయిన తరువాత తిరిగి పునరుద్ధరిస్తామని తెలిపారు. స్కూల్ బస్సు సర్వీసు రద్దు చేసిన విషయం గురించి వైసిపి దర్శినియోజక వర్గ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. దీంతో స్పందించిన బూచేపల్లి విద్యార్థుల సౌకర్యార్థం తాత్కాలికంగా ఆటోను ఏర్పాటు చేశారు. ఆటో ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



ఎండలో అవస్థలు పడుతున్న విద్యార్థులు

శ్రీశైలానికి పోటెత్తుతున్న భక్తులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఇతర రాష్ట్రాల నుంచి వివిధ వాహనాల్లో వేలాది మంది భక్తులు పెద్దదోర్నాల మీదుగా శ్రీశైలం తరలి వెళుతున్నారు.కొంత మంది కాలిబాటన మండుటెండలను సైతం లెక్క చేయకుండా తరలి వెళ్తున్నారు. పెద్దదోర్నాల నుంచి శ్రీశైలం వరకూ ఘాట్ రోడ్డు కావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగి వందలాది వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకు పోతున్నాయి. పోలీసు, అటవీ శాఖాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ట్రాఫిక్‌ను అంతరాయం కలుగుకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని ఉగాది పర్వదినం ముగిసే వరకు 24 గంటలు పాటు వాహనాలను పెద్దదోర్నాలలో నిలుపుదల చేకుండా శ్రీశైలం పంపుతున్నట్లు అటవీక్షేత్రాధికారి విశ్వేశ్వరరావు తెలిపారు.



కాలినడకన వస్తున్న భక్తులు



ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

18వ వార్డులో ఇంటింటి ప్రచారం

దర్శి : దర్శి నగర పంచాయతీ పరిధిలోని 18వ వార్డులో టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శనివారం పర్యటించారు. తొలుత గణేష్‌డి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. వైసిపి పాలనలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, టిడిపి మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, టిడిపి, జనసేన, నాయకులు, పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు నగర పంచాయతీ 5వ వార్డులో వైసిపి గిద్దలూరు నియోజక అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి గిద్దలూరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ పరుచూరి సుభాషిణి, పరుచూరి నాగేశ్వరరావు, బాదం గోపాల్, కో ఆప్షన్ మెంబర్ షేక్ మస్తాన్ వలి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి -చినగంజాం

మండల పరిధిలోని పల్లెపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఎన్ఆర్‌జిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.రాజేష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్క్‌సైట్ ఫేస్లిటిఎస్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కూలీలు రోజు వారీ కూలీ రూ.300 గిట్టుబాటు అయ్యేలా పనులు చేసుకుంటే కుటుంబానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం కమ్యూనిటీ పాండ్స్, ఫ్లడ్ బండ్ పనులను తనిఖీ చేశారు. అనంతరం కూలీల హాజరు, ఎన్ఎంఎంఎస్ యాప్‌లో అటెండెన్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వరప్రసాద్ , ఎపిఓ జె.లక్ష్మీదేవి, ఇసి సురేష్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న రాజేష్

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ.నెం: 36/2023

ఇన్

ఐ.పి నెం:1/2022

నడికట్టు నారాయణరెడ్డి .... పిటీషనరు

వర్సెస్

దొండ్లేటి సుబ్బారెడ్డి మరియువగైరాలు..రెస్పాండెంట్లు

టు,
దొండ్లేటి సుబ్బరామిరెడ్డి **(ఆర్2),**
తండ్రి సుబ్బారెడ్డి,
శాశ్వత నివాసం : కొష్టాలపల్లె గ్రామము, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం : హనుమంతునిపాడు రోడ్డు, 1వ లైను, అర్బన్ కాలనీ, కనిగిరి టౌను, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు పిటిషనులో పరిహారం నిమిత్తం పిటీషనరు, నీమీద పిటిషను దాఖలు చేసినందున నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసులు పంపించిననూ జారీకానందున శ్రీ కోర్టు వారు నీహాజరు నిమిత్తం వాయిదా తే:12-04-2024ది అయిఉన్నది. కావున పైతేదీన ఉదయం గం.10-30 ని.లకు నీవు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా కానీ శ్రీకోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 12-04-2024.
పొదిలి
తేదీ : 06-04-2024.

ఇట్లు
ఎమ్.వి.రమణ కిషోర్,
బీకాం.ఎల్.ఎల్.బి,
అడ్వకేట్, పొదిలి,
ప్రకాశం జిల్లా.
సెల్ : 9948139224.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి -వేటపాలెం

జెఎన్‌టియుకె యూనిర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో నరసరావు పేటలో ఎంఎక్స్ - 2కె24 ఫెస్టివల్ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు విన్నర్స్‌గా నిలిచినట్లు సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ లక్ష్మణరావు, ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావు, కళాశాల మేనేజరు ఆర్‌వి. రమణమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

తెలంగాణ రాష్ట్రం, కెవిరంగారెడ్డి జిల్లా, అల్మాసగూడ పట్టణ కాపురస్తుడు నరాలశెట్టి శ్రీనివాసరావు S/o నాగేశ్వరరావుకి చెందిన ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలు స.రి వారి ద.నెం.గల 2273/2006, 231/2010ర్లు గల ఒరిజినల్ దస్తావేజులు ది.01-04-2024న చిన్నగంజాం నుండిహైదరాబాద్‌కి ప్రయాణం చేస్తుండగా దారి మధ్యలో పోయినది. ఎంత వెతికినను కనపడలేదు. కావునదయుంచి పై దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల క్రింది మా చిరునామాకు గాని,ఫోన్ నెంబర్‌కి గాని తెలియపరచవలసినదిగా మిక్కిలిగా ప్రార్థించుచున్నాను.

ఇట్లు..
నరాలశెట్టి శ్రీనివాసరావు, S/o నాగేశ్వరరావు
కె.వి రంగారెడ్డి జిల్లా అల్మాసగూడ
డోర్ నెంబర్ **32-2-27**,ఆర్.ఎస్.ఆర్ రోడ్డు
ఆర్కే ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద, తెలంగాణ రాష్ట్రం
Pin : 500058
సెల్ నెంబర్ : **7995918509**

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం.70/2022

మధ్యలో
రావిపాటి హరిబాబు ...వాది
మరియు
భీమనేని కోటేశ్వరరావు ... ప్రతివాది

టు :
భీమనేని కోటేశ్వరరావు, తండ్రి వెంకటేశ్వర్లు, నివాసం - ఫ్లాటు నెం.101, శ్రీనిలయ అపార్టుమెంట్స్, నిర్మల్ నగర్ పార్కు దగ్గర, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా - 523002.

సమను

పైనంబరు దావాలో మీరు వాది అయిన శ్రీ రావిపాటి హరిబాబు అనువారి వద్ద తేది 16-01-2019న ప్రామిసరీ నోటు ద్వారా మీరు తీసుకొన్న రుణమురూ.50,000/-లుకున్నూ మరియు తేది 18-12-2019న ప్రామిసరీ నోటు ద్వారా మీరు తీసుకొన్న రుణము రూ.2,50,000/-లు కున్నూ, వెరశి రూ.3,00,000/-లు మరియు దానిపై అయిన వడ్డీతో సహా రూ.4,60,227/-లు రాబట్టుకొను నిమిత్తం పై నంబరు దావాను దాఖలు చేయగా సదరు దావా గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ఒంగోలు వారి కోర్టులో నిల్వలో వున్న దరిమిలా, మీకు అనేక పర్యాయములు పై కోర్టువారు సమన్లును పై కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారా పంపిననూ అవి అనివార్య కారణముల వలన మీకు చేరుట లేదు. కావున ఈ నోటీసు ద్వారా మీకు తెలియచేయుట ఏమనగా తేది 18-04-2024న ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేక మీ తరఫున వకీలు ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై పై నెంబరు కేసులో మీ అభ్యంతరములు మరియు ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల సదరుదావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా మీకు తెలియ చేయడమైనది.

// పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : ఒంగోలు,
తేది : 06-04-2024.

కాసు అంజిరెడ్డి,
న్యాయవాది,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్ : **9440591544.**

కరువు బారిన పల్లెలు..

ఉపాధి కోసం ప్రజల వలస బాట

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో కరువు కరాళనృత్యం చేస్తుంది. ఈ నియోజకవర్గం నుంచి ప్రతియేటా 18 వేలు నుంచి 25 వేల మంది వరకూ వలస వెళ్తుంటారు. వర్షాలు లేక పంటలు పండక, రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులతో ఉపాధి కోసం వలస బాట పడుతున్నారు. యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దదోర్నాల మండలాల్లోని ప్రజలు కరువు రక్కసి కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నారు. జానెడు పొట్ట కోసం పక్క ప్రాంతాలకు, పొరుగు రాష్ట్రాలకు వలస పోతున్నారు. ఈ పాటికే పలువురు వలస వెళ్లారు. ప్రతిరోజూ ఇప్పటికే 500 నుంచి 1000 కుటుంబాలు వలసబాట పడుతున్నాయి.


వలస వెళ్తున్న కూలీలు

వృద్ధులు తమ మనవళ్ళ మనవరాళ్లతో గ్రామాల్లో ఉంటున్నారు. ప్రతి గ్రామంలో చిన్నారులు, వృద్ధులు మినహాయించి నడివయసు వారు, యువకులు లేకపోవడం గమనార్హం. వ్యవసాయం చేయలేని పరిస్థితుల్లో ఉపాధి కోసం పక్క ప్రాంతాలకు వలస వెళుతున్న వివిధ గ్రామాల ప్రజలను గ్రామంలోనే ఉపాధి అవకాశాలను కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అలాంటి ప్రయత్నం జరిగితే గ్రామాల నుండి వలసలు తగ్గి కుటుంబాలు ఎడబాటు కాకుండా ఉండే అవకాశం ఉంటుందని పేదలు కోరుతున్నారు. కేవలం వ్యవసాయ పనులు లేక, ఉపాధి పనులు ప్రారంభించలేక పస్తులు ఉండలేక దూర ప్రాంతాలకు చంటి పిల్లలను, వృద్ధులను ఇంటి పట్టున వదిలిపెట్టి వలసబాట పట్టాల్సి వస్తుందని కంటనీరు పెడుతున్నారు.

బైకును ఢీకొన్న స్కూల్ బస్సు యువకుడికి గాయాలు

ప్రజాశక్తి- చీరాల

స్కూల్ బస్సు బైకు ఢీకొన్న ఘటనలో ఓ యువకుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని విజయనగర కాలనీ గ్రామంలో శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మండల పరిధిలోని ఈపురిపాలెం గ్రామంలోని శ్రీ గీతాంజలి హైస్కూల్ బస్సు ఒంటి పూట బడులు కావడంతో మధ్యాహ్న సమయంలో విద్యార్థులను ఇంటికి తీసుకెళుతోంది. విజయ నగరకాలనీలో ఓ విద్యార్థిని దించి వెళుతున్నాడు. అదేసమయంలో అదే కాలనీకి చెందిన కె.రిషిత్ అనే యువకుడు మంచి నీటి క్యానుతో బైకుపై వస్తున్నాడు. ఘటనా స్థలం వద్ద బస్సు, బైకు ఢీకొంది. దీంతో రిషిత్ కంటికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న గీతాంజలి స్కూల్ యాజమాన్యం ఘటన స్థలానికి చేరుకొని బాధితుడి కుటుంబం సభ్యులతో మాట్లాడారు. క్షతగాత్రుడిని హాస్పిటల్ కు తరలించారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం


మాట్లాడుతున్న మారుతీకృష్ణ

బాల్య వివాహాలను నిర్మూలించాలని సార్డ్స్ సంస్థ పిఎం మారుతీకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని గురిజేపల్లి, పుల్లలచెరువు మండలంలోని పెద్ద పీఆర్సీ తండాలలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతీకృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల అభివృద్ధికి విఘాతంగా మారుతున్నాయన్నారు. బాల్య వివాహాలతో బాలికలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని చెప్పారు. బాలల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సార్డ్స్ బాల ప్రకాశం ప్రాజెక్టు ఎపిఎం మందా మరియబాబు, సిబ్బంది గురవయ్య, సుప్రియ, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


రంజాన్ తోఫా అందజేస్తున్న నాయకులు

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంనకు చెందిన ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మౌలానా హిదయతుల్లా, మౌలానా మహమ్మద్ హుస్సేన్, మౌలానా జుబేర్, మౌలానా హనీఫ్, మసీదు ముత్తవలిలు మొగల్ కరిముల్లా బేగ్, షేక్ ఫజుల్, యూసుఫ్, సయ్యద్ మహబూబ్ బాషా, సయ్యద్ కరిముల్లా, సయ్యద్ అల్లమాలిక్, ఎస్ఎంఆర్ సన్స్ ఫౌండేషన్ చైర్మన్ సయ్యద్ జబీవుల్లా, అబ్దుల్ కలాం వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ పఠాన్ ఇమ్రాన్ ఖాన్, ముస్లిం మైనార్టీ నాయకులు, సొసైటీ సభ్యులు షేక్ చోటు, షేక్ షరీఫ్, షేక్ షరీఫ్, షేక్ బాషా పాల్గొన్నారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మండల పరిధిలోనికొండబోయినపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ బి.ప్రేమ్‌కుమార్ కథనం ప్రకారం..కొండబోయినపల్లి గ్రామానికి చెందిన రాగసాని వెంకట పద్మావతి (26) అనే యువతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన ఇరుగు పొరుగువారు సిఎస్‌పురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే వెంకటపద్మావతి మతి నిర్ధారించారు. మతురాలి తండ్రి కామన బోయిన తిరుపతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మతదేహాన్ని కనిగిరి వైద్యశాలకు తరలించారు. మతురాలికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

దీక్షచరితకు అభినందనలు

ప్రజాశక్తి-చీమకుర్తి


దీక్ష చరితను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మండల పరిధిలోని పాటిమీదపాలెం యుపి పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న నోసిన దీక్షచరిత నవోదయ పాఠశాలలో ప్రవేశానికి అర్హత సాధించింది. ఈ సందర్భంగా దీక్ష చరితను ఎంఇఒలు వెంకటేశ్వర్లు, శివాజీ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శర్మ, ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరి, సరోజిని, చల్లా పద్మ, నాగలక్ష్మి, యర్రా శ్రీదేవి, శ్రీనివాసరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పుట్టా రామకృష్ణ ,పాటిమీదపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె. శిలార్, ఉపాధ్యాయులు సంజీవి, వాకా కవిత తదితరులు అభినందించారు.

హుండీలోని నగదు చోరీ

ప్రజాశక్తి - కురిచేడు

కురిచేడులోని దర్శి రోడ్‌లోనున్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలోని హుండీని శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టి అందులోని నగదును అపహరించారు. రోజులాగే పూజలు నిర్వహించేందుకు శనివారం ఉదయం ఆలయం వద్ద వెళ్లిన పూజారి హుండీ పగులగొట్టి ఉండటాన్ని గుర్తించి ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. ఆలయ కమిటీ సభ్యులు ఘటనా స్థలాన్ని పరిశీలించి గుడి చుట్టు ప్రక్కల పరిశీలించారు. ఆలయం వెనుక భాగాన ఉన్న పొలంలో హుండీ పగులగొట్టి పడవేసి ఉండటాన్ని గుర్తించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శ్రీకాంత్ క్లూస్ టీమ్‌ను పిలిపించి హుండీ పై ఉన్న వేలిముద్రలను సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

'రైస్'లో ముగిసిన వర్క్ షాపు

ప్రజాశక్తి-సింగరాయకొండ



వర్క్‌షాపులో పాల్గొన్న హైదరాబాద్ కంపెనీ ప్రతినిధులు

టంగుటూరు మండలం వల్లూరు సమీపం లో ఉన్న రైస్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఇ డిఎస్ మరియు సిఎస్ఇఎల్ ఎంఎల్ విభాగాల్లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గత మూడు రోజులుగా హైదరాబాద్‌కు చెందిన బ్రాండ్ విజన్ సొల్యూషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్క్ షాపు శనివారంతో ముగిసినట్లు కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనర్ ఆర్‌విఎస్‌జి. సాయి ఈశ్వర్ విద్యార్థులకు వెబ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ మోడ్రన్ టూల్స్‌ని వినియోగించి దానికి సంబంధించిన ఫీచర్స్ అప్లికేషన్ ఎలా తయారీ చేయాలనే అంశంపై శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ప్రస్తుతం విద్యా వ్యాపార ఆరోగ్య రక్షణ మరియు వాణిజ్య రంగాల్లో అంతర్జాతీయ అప్లికేషన్ యొక్క ప్రాధాన్యత మరియు అవశ్యకతల దృష్టిలో ఉంచుకొని అప్లికేషన్ తయారు చేసినట్లు తెలిపారు. సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ కె.నారాయణరావు మాట్లాడుతూ ఈ అప్లికేషన్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎవి. భాస్కరరావు మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో వెబ్ అప్లికేషన్ ప్రాధాన్యత ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో మెలుకులు నేర్చుకోవడానికి అంతర్జాతీయ అప్లికేషన్ తయారు చేయాలన్నారు. కళాశాల చైర్మన్ చిన్నరంగమన్నార్ మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాపులు విద్యార్థులకు ఉపయోగ పడతాయని తెలిపారు.

ఆరోగ్య సురక్షతో ప్రయోజనం

ప్రజాశక్తి-శింగరాయకొండ



మాట్లాడుతున్న చైతన్య కృష్ణ

శింగరాయకొండ-2 సచివాలయం వద్ద డాక్టర్ చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య కృష్ణ మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని గ్రామాల్లో ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్ల చేత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దిరేందర్, గ్రామ కార్యదర్శి, డిప్యూటీ పారామెడికల్ అధికారి దామా వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు రెడ్డి, సాంబశివరావు,. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి- వేటపాలెం

చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ సతీమణి సుజాత మండల పరిధిలోని రామన్నపేట గ్రామంలో మహిళలతో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వేటపాలెం జడ్‌పిటిసి బండ తిరుమలా దేవి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ కృష్ణమోహన్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చీరాల నియోజక వర్గం అభివృద్ధి చెందినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఆమంచి కృష్ణమోహన్ పోటీ చేస్తారని ఆయన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఆమంచి గెలుపుతోనే చీరాల నియోజక వర్గం మరింత అభివృద్ధి పథకంలో ముందుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి సుశీల, పెరిసెట్ల పద్మజ, బండ్ల విజయ, పర్వత రెడ్డి రేణుక, బులసల రమాదేవి, దేవన పద్మ, సాదు పద్మ, వార్ల సరోజిని, కట్ట సుజాత, గుత్తి రాధాదేవి, బొడ్డు అరుణ, పద్మి నాగ పద్మ, బులసల ఆదిలక్ష్మి, బులసల రామ లక్ష్మి పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

వివాహ వేడుకల్లో ఎంఎల్ఎ గొట్టిపాటి

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని కొమ్మినేనివారి పాలెం గ్రామంలో శనివారం ఏల్చూరి శ్రీనివాసరావు కుమారుని వివాహానికి హాజరైన ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ నూతన వధూవరులు చిరంజీవి, ప్రియాంకను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బొజ్జా సామ్రాజ్యం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సానుభూతిని తెలిపారు.



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు

కేంద్ర బలగాలతో గ్రామాల్లో కవాతు

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు చెడు నడత కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచిన పోలీస్ అధికారులు మండలంలోని వివిధ గ్రామాల్లో సాయుధ బలగాలతో శనివారం కవాతు నిర్వహించారు. చెడు నడత కలిగిన వ్యక్తుల ఇళ్లను సందర్శించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహన తనిఖీలు నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాల్లో ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా కేంద్ర సాయుధ బలగాలతో పికెట్లు ఏర్పాటు చేశారు.



ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్

ప్రలోభాలకు లొంగవద్దు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్ సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని గుల్లపల్లి, కోటి సెంటర్లో ఓటర్లకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. స్థానిక శ్రీ నూకాలమ్మ దేవస్థానం ఆవరణలో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్క భారత పౌరునిగా ఓటును నమోదు చేయించుకోవాలని సూచించారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లు తమ బాధ్యతగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు అనే ఆయుధంతో దేశ, రాష్ట్ర ప్రగతిని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా మేలైన నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నూతన ఓటర్లు పాల్గొన్నారు. కార్యక్రమానికి తహశీల్దారు బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. సభలో ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

ప్రజలే నా బలం.. బలగం..

టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అభివృద్ధి, సంక్షేమంలో పర్చూరును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే తన ధ్యేయమని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. ఇసుక దర్శిలోని తన క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎలాంటి హింసకు తావు లేకుండా ప్రశాంత పర్చూరుగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని అన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రభుత్వం మారడంతో మధ్యలో నిలిచిపోయాయని అన్నారు. వాటిని పున ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి తగిన ప్రాధాన్యతనిస్తూ ప్రజలందరూ మేచ్చేలా పాలన సాగిస్తామని అన్నారు. నియోజకవర్గంలో 25వేల మందికి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇండ్ల నిర్మాణానికి చర్యలు చేపడతామని అన్నారు. అన్నదాతల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు చేపట్టి వ్యవసాయంలో పర్చూరును అగ్రగామిగా నిలుపుతామని అన్నారు. ఆధునిక పర్చూరు లక్ష్యంగా చిట్ట చివరి భూముల వరకు సాగునీరు అందించేలా పక్కా ప్రణాళికతో ముందు చూపుతో చర్యలు తీసుకుంటామని అన్నారు. చిమ్మిరి బండ, మార్టూరు గ్రామాలకు చెందిన పలువురు ఆయన సమక్షంలో శనివారం టిడిపిలో చేరారు. వీరందరికి కండు వాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. స్వర్ణ గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సూచనలు చేశారు.



టిడిపిలో చేరిన వారితో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి

టిడిపి కూటమి అభ్యర్థి నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

సముద్ర తీరప్రాంత మత్స్యకార గ్రామాల కుటుంబాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మండలంలోని అడవి పంచాయతీ పరిధిలోని సముద్ర తీర ప్రాంత గ్రామాలైన కృపానగర్, సునామికాలనీ, దానవాయిపేట, అడవిపల్లి పాలెం, రామాపురం, కొత్త ఓడరేవు, రామచంద్రపురం, పాండురంగాపురం గ్రామాల్లో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేట విరామ సమయంలోనేగాక సాధారణ సమయాల్లో పడవలు నిలుపుకునేందుకు జెట్టి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మత్స్యకారుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ మురుగు డ్రెయిన్ సముద్రంలో కలిసే మొగ ప్రాంతంలో ఇసుక మేటలు వేయడంతో వేటకు వెళ్లే పడవలకు ఇబ్బందికరంగా ఉందని, ఆ మేటలు తొలగింపునకు శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. తీర ప్రాంత ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చేస్తామని అన్నారు. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించే తనకు అడ్డదారుల్లో డబ్బు సంపాదించాల్సిన అవసరం లేదని అన్నారు.



ప్రచారంలో నరేంద్ర వర్మ

వైసిపి పాలనలో దళితులే బాధితులు

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

కొణిదెన గ్రామంలోని ఎస్సి కాలనీ, గంగపాలెం నందు ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో తమను గెలిపించాలని కోరారు. వైసిపి పాలనలో ఎస్సీలపై దౌర్జన్యాలు పెచ్చుమీరాయని అన్నారు. ప్రశ్నించడమే పాపమన్నట్లు దాడులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఎస్సిలపై దాడి చేసి ఎస్సీలపైనే అట్రాసిటీ కేసులు పెడుతున్న విచిత్ర పరిస్థితులు చూశామని గుర్తు చేశారు. కాపులకు ప్రాధాన్యత ఇచ్చి కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కేంద్రం ప్రతిపాదించిన ఇడబ్ల్యుఎస్ ద్వారా 5శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. రూ.4426 కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు వైసిపి ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. టిడిపి హయాంలో రూ.కోట్ల నిధులు ఎస్సిలకు రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలు చూపిందని అన్నారు. పత్తేపురం, ఏల్చూరు, పి గుడిపాడు, జె పంగులూరు గ్రామాల్లో కాపు భవన నిర్మాణాలకు రూ.2కోట్ల నిధులు మంజూరు చేశామని అన్నారు. విదేశీ విద్యకు టీడీపి ప్రభుత్వంలో రూ.15లక్షలు అందించి ఉన్నత విద్యకు ఆర్థిక సహకారం అందించామని అన్నారు. పేదల సంక్షేమం టిడిపితోనే సాధ్యమని అన్నారు. కార్పొరేషన్లన్నింటినీ వైసిపి ప్రభుత్వం నీరుగార్చిందని ఆరోపించారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.



ప్రచారం సందర్భంగా చిన్నారిని ఆశీర్వదిస్తున్న గొట్టిపాటి

వైసిపితోనే పేదలకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని అన్నంబొట్లవారిపాలెంలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి యడం బాలాజీ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిసి కాలనీ, ఎస్టి కాలనీ, చెరువు కట్ట పడమట బజారుల్లో ఆయన పర్యటించారు. ప్రతి గడపకు వెళ్లి వైసిపి అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటును వేసి గెలిపించాలని కోరారు.



ఎన్నికల ప్రచారంలో యడం బాలాజీ



ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాదును సన్మానిస్తున్న కొండయ్య

టిడిపి ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్‌కు సత్కారం

ప్రజాశక్తి - చీరాల

బాపట్ల పార్లమెంట్ టిడిపి ఎంపి అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ శనివారం స్థానిక టిడిపి కార్యాలయంకు తొలిసారి వచ్చారు. ఆయనకు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఎంఎం కొండయ్య, మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను గజమాలతో సత్కరించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా ప్రసాద్‌ను ప్రకటించిన తర్వాత ఆయన తొలిసారి చీరాలకు రావటంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. భవిష్యత్తు కార్యాచరణపై కొద్దిసేపు నేతలతో చర్చించారు. టిడిపి గెలుపుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మహిళలకు ఉచత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచతం, 18ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.15వందనల నగదు, రైతు నిధు, యువగళం నిధి ద్వారా నిరుద్యోగ బృతి వంటి పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పాలని సూచించారు. ఎంఎల్ఎగా కొండయ్యను, ఎంపిగా తనను గెలిపించాలని కోరారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న ఒకటవ పట్టణ పోలీసులు

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

ఓటు హక్కును ప్రజలు అందరూ స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఒకటో పట్టణ ఎస్ఐలు వేమన, వెనకటేశ్వర్లు అన్నారు. ఎస్పి వకుల్ జిందాల్ ఆదేశాలు మేరకు డిఎస్‌పి బేతపూడి ప్రసాద్ పర్యవేక్షణలో తనిఖీలు చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పట్టణ సిఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో సిబ్బంది, బిఎస్ఎఫ్ బాలగాలతో శనివారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రూట్ మార్చ్ నిర్వహించారు. పేరాల ప్రాంతంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. సిబ్బంది అందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీల్లో పాల్గొన్నారు. ఎన్నికల నేపథ్యంలో నిబంధనలు పాటించకుండా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ప్రజలందరూ నిబంధనలు పాటించాలని గుర్తు చేశారు. వివాదాస్పదమైన సమాచారం పోలీసులుకు తెలపాలని కోరారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం పట్టణం లోనికి ప్రవేశిస్తున్న వివిధ వాహనాలను తనిఖీలు చేశారు. అనుమానాస్పదమైన వ్యక్తులు, వాహనాల సమాచారం పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామాల్లో రెచ్చగొట్టే వాఖ్యలు చేయవద్దని సూచించారు.

ఘనంగా బూచేపల్లి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-దర్శి

వైసిపి దర్శి నియోజకవర్గ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. దర్శిలోని బూచేపల్లి గృహంలో అభిమానులు భారీ కేక్ కట్ చేశారు. శాలువాలతో బూచేపల్లిని సత్కరించారు. చలివేంద్ర వద్ద కొండమీద వెలసియున్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రి మేరు నాగార్జున, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బూచేపల్లిని ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొల్లపాటి సుధారాణి, అచ్చయ్య, ఉషా, మురళి, సుంకర, సునీత, బ్రహ్మానందరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, తూము సుబ్బారెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి, ఎఎంసి చైర్మన్ బుజ్జి, జడ్‌పిటిసిలు మార వెంకటరెడ్డి, నాగిరెడ్డి, రత్నం, రాజు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు కుమ్మిత అంజిరెడ్డి, డాక్టర్ ఎస్‌ఎం.బాషా, సానికొమ్ము తిరుపతిరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్లు బత్తిని వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపిలు పోశం మధుసూదన్‌రెడ్డి, ఇత్తడి దేవదానం, గొల్లపాటి మోషే, వీరగంధం కోటయ్య, మేరువ సుబ్బారెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం డైరెక్టర్ షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.



చీమకుర్తిలో కేక్ కట్ చేస్తున్న మంత్రి మేరుగ నాగార్జున



శివప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

చీమకుర్తి : దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయంలో మంత్రి మేరుగ నాగార్జున కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు జడ్‌పిటిసి దుంపా రమణమ్మ, దుంపా చెంచిరెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షుడు కె. శేఖరరెడ్డి, యూత్ అధ్యక్షుడు మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, చిన్నపురెడ్డి వెంకటరెడ్డి, మంచా హరికృష్ణ, కౌన్సిలర్లు సోమా శేషాద్రి, గోపురపు చంద్ర, పత్తి కోటేశ్వరరావు,తప్పెట బాబూరావు పాల్గొన్నారు.

అశోక్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - కొమరోలు

కొమరోలు మండలానికి చెందిన బండి వెంకట సుబ్బయ్య కుటుంబ సభ్యులు శనివారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి కూటమి గిద్దలూరు నియోజక వర్గ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. .



టిడిపిలో చేరిన వారితో అశోక్‌రెడ్డి

కంభంలో..

ప్రజావక్తి-కంభంరూరల్

మండల పరిధిలోని కందులాపురం మాజీ వార్డు మెంబరు శ్రీనివాసులు, ఔరంగాబాద్ పంచాయతీలోని నడింపల్లె గ్రామానికి చెందిన కైరంకొండ రంగసాయి, రావిపాడు గ్రామానికి చెందిన శ్రీరాములు, కలగట్ల జయరాములు, సయ్యద్ బాషా, వీరిశెట్టి వెంకట సుబ్బయ్య శనివారం టిడిపిలో చేరారు. టిడిపి కూటమి గిద్దలూరు నియోజక వర్గ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గ్రామాల్లో అశోక్‌రెడ్డి పర్యటన

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వ్యవసాయాన్ని దండుగ చేశారని టిడిపి కూటమి గిద్దలూరు నియోజక అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని లింగోజీపల్లె, తెల్లదిన్నె, ఎల్. కోట, ఔరంగాబాద్, నడింపల్లె, సైదాపురం, కందులాపురం, సూరేపల్లె, రావిపాడు, జంగంగుంట్ల, కాగితాల గూడెం, హాజరత్ గూడెం,దర్గా, దేవనగరం, పెద్దనల్లకాల్వ, చిన్న నల్లకాల్వ, లింగాపురం, ఎర్రబాలెం గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించాడు. ఈ సందర్భంగా ప్రజలను కలిసి టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. వైసిపి వైఫల్యాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి బెల్లంకొండ సాయిబాబు, టిడిపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టిడిపి యర్రగొండపాలెం నియోజక అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు విజయాన్ని కాంక్షిసూ స్థానిక ఇందిరా నగర్‌లో టిడిపి సీనియర్ నేత డాక్టర్ మన్నె రవీంద్రతో కలిసి ఎరిక్షన్‌బాబు కుమారుడు గూడూరి అజిత్, కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు టిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్, బాబు ష్యూరిటి, భవిష్యత్ గ్యారెంటి, మహాశక్తి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్, కిశోర్, రమణమ్మ, ఒంగోలు ఆదిరెడ్డి, గోళ్ల సుబ్బారావు, సీతా రామయ్య, ఆకాష్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, వేగినాటి శ్రీనివాస్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ బస్సు యాత్రను జయప్రదం చేయాలి

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

మేమంతా సిద్ధం పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు కోరారు. మండల పరిధిలోని శీలంవారిపల్లిలోనున్న కదిరి బాబూరావు క్యాంపు కార్యాలయంలో వైసిపి కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేమంతా సిద్ధం బస్సు యాత్ర పిసిపల్లి మండలం నుంచి కనిగిరి నియోజకవర్గంలోకి ఆదివారం ప్రవేశిస్తుందన్నారు. రామాపురం, అజీజ పురం, చింతలపాలెం, కనిగిరిలోని పామూరు బస్టాండు, ఒంగోలు బస్టాండ్, చిన్నారి కట్ల, పెదరికట్ల మీదుగా దొనకొండ జంక్షన్ వరకూ బస్సు యాత్ర సాగుతుందన్నారు. అక్కడ బహిరంగ సభలో జగన్ మాట్లాడుతారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వైసిపి నాయకులు , కార్యకర్తలు, వైఎస్‌ఆర్, జగన్ అభిమానులు పాల్గొని జయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, నారాయణ స్వామి ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, కదిరి పార్థసారథి, ముడుమాల నారాయణరెడ్డి, తోట అశోక్, పోలయ్య, ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, సర్పంచుల సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల చిరంజీవి, వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు షేక్ బుజ్జి, డిజిపేట మాజీ ఎంపిటిసి మితికేల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

వైద్యులకు అండగా ఉంటా : కరణం

ప్రజాశక్తి - చీరాల

వైద్యులు తమ వత్తిని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ఐఎంఎకు అండగా ఉంటాననిలని వైసిపి చీరాల నియోజకవర్గ అభ్యర్థి కరణం వెంకటేష్ తెలిపారు. స్థానిక ఐఎంఎ కమ్యూనిటీ హాలులో ఐఎంఎ వైద్యులు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐఎంఎ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ వారిని మర్యాద పూర్వకంగా కలిసి వారితో మాట్లాడారు. వైద్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో తన గెలుపు కోసం సహకరించాలని కోరారు. అనంతరం ఐఎంఎ వైద్యులు వెంకటేష్‌ను శాలువా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు డాక్టర్ భవాని, ప్రసాద్ డాక్టర్, డాక్టర్ బాల శంకర్రావు, డాక్టర్ ఉమా మోహన్,డాక్టర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ గోరంట్ల సుబ్బారావు, డాక్టర్ ప్రదీప్ రతన్, డాక్టర్ బాబూరావు, డాక్టర్ కొండలరావు,డాక్టర్ గోవింద రాజేష్, డాక్టర్ కష్ణ చైతన్య, డాక్టర్ అనిల్ చౌదరి, డాక్టర్ రవికిరణ్,డాక్టర్ హైమా సుబ్బారావు, డాక్టర్ నిరపమ,డాక్టర్ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కరణం వెంకటేష్



టిడిపిలో చేరిన వారితో ఎంపీ మాగుంట, గొట్టిపాటి లక్ష్మి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- దొనకొండ

దొనకొండ జడ్‌పిటిసి మురికిపూడి సుధాకర్, పోలేపల్లి ఎంపిటిసి జాన్‌మార్క్ టిడిపి కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో గురువారం రాత్రి టిడిపిలో చేరారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, గొట్టిపాటి లక్ష్మి వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాగుంట రాఘవరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర

వెలిగండ్లలో ,,

వెలిగండ్ల : మండల పరిధిలోని కంకణంపాడుకు చెందిన పలు కుటుంబాల వారు చిలకల కష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం టిడిపిలో చేరారు. టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్క ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. డాక్టర్ ఉగ్ర వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, క్లస్టర్ కోఆర్డినేటర్ దొడ్డ వెంకట సుబ్బారెడ్డి,వెలిగండ్ల ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, కర్నాటి భాస్కర్ రెడ్డి, మీనిగా కాశయ్య, కేవలం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



వైసిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - గిద్దలూరు

ఇటీవల వైసిపిని వీడి టిడిపిలో చేరిన గిద్దలూరు నగర పంచాయతీ కోఆప్షన్ మెంబర్ దమ్మాల జనార్ధన్ శనివారం వైసిపి గూటికి చేరాడు. వైసిపి గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి దమ్మాల జనార్ధన్‌ఉ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వైసిపిలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం, గౌరవం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బాదం వెంకటేశ్వర్లు, బాదం గోపాల్, పరుచూరి నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి కడప వంశీధర్ రెడ్డి, బొర్రా కష్ణా రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

దర్శి : దర్శికి చెందిన ఒగ్గు కుమార్తె సుధా మాధురి జ్ఞాపకార్థం ఆమె తల్లిదండ్రులు ఒగ్గు సత్యనారాయణ, శ్రీలక్ష్మి స్థానిక కురిచేడు రోడ్‌లోని షరిడీ సాయిబాబా వద్ధాశ్రమంలో వద్ధులకు శనివారం అన్నదానం నిర్వహించారు. తొలుత స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుధా మాధురి కుటుంబ సభ్యులు, మస్తానవలి తదితరులు పాల్గొన్నారు.


అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు చేయూత

కలాం ఫౌండేషన్ చేయూత

ప్రజాశక్తి - కర్లపాలెం

మండలంలోని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంవి రాజుపాలెంలోని ఐదు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం, షేక్ బహదూర్ బాష, షేక్ జిలాని పాల్గొన్నారు.


గడపగడపకు తిరుగుతున్న వైసిపి అభ్యర్థి అశోక్ బాబు

గడపగడపకూ అశోక్‌బాబు ప్రచారం

ప్రజాశక్తి - కొల్లూరు

ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు వెళ్లి గత ఐదేళ్లలో సిఎం వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు వివరిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ప్రజలకు సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల పేద ప్రజల కళ్లల్లో ఆనందం కనిపిస్తుందని అన్నారు. చంద్రబాబు 14ఏళ్ళ సిఎంగా పనిచేసినప్పటికీ ఏ ఒక్క సంక్షేమ పథకమైనా ప్రవేశపెట్టారా అన్నారు. ఎస్సీ కాలనీల్లో ఎక్కువగా స్మశాన సమస్యలు ఉన్నాయని తన దృష్టికి వచ్చాయని అన్నారు. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నిటినీ పరిష్కరిస్తానని చెప్పారు పేదవారిలో వైసిపి పట్ల మంచి స్పందన కనిపిస్తుందని అన్నారు. బీసీల్లో కూడా కొంత మార్పు వచ్చిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు సూరి దేవర రామకృష్ణ వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, మాజీ ఎంపీపీ పెరికల పద్మారావు పాల్గొన్నారు.

అత్తపై అల్లుడు దాడి

ప్రజాశక్తి - అద్దంకి

రోకలి బండతో అల్లుడు అత్తపై దాడి చేసిన ఘటన మండలంలోని ఉప్పలపాడులో శనివారం చోటు చేసుకుంది. ఘటనలో అత్తకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన జె నాగలక్ష్మి పెద్ద కుమార్తె భర్త శివ నారాయణ అత్తపై రోకలి బండతో దాడి చేశాడు. ఈ దాడిలో అత్త నాగలక్ష్మి తలకి తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్ర గాయాలైన ఆమెను చికిత్స కొరకు ప్రైవేట్ వాహనంలో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాడికి కారణమైన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


దాడిలో గాయపడిన అత్త జె నాగలక్ష్మి

పరిహారం కోసం రైతుల ఎదురుచూపులు

ప్రజాశక్తి - సంతమాగులూరు

'అలా నేను బటన్ నొక్కితే ఇలా మీ ఖాతాల్లో నగదు క్షణాల్లో పడిపోతుంది.' అంటూ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభల్లో నిత్యం చెప్పే మాటలు వింటుంటాం. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉన్నాయి. గత ఏడాది డిసెంబర్ నెల్లో వచ్చిన మిచౌంగ్ తుఫాన్ తాకిడికి పంటలు దెబ్బతిన్న రైతులకు, పెట్టుబడి రాయితీ సాయం విడుదల చేస్తూ సిఎం వైఎస్ జగన్ మార్చి 6న బటన్ నొక్కారు. కానీ నేటికీ రైతుల ఖాతాల్లో ఆ బటన్ నొక్కిన నగదు జమ కాలేదు. నిత్యం రైతులు బ్యాంకుల వద్దకు వెళ్లి తమ ఖాతాలు పరిశీలించుకోవడం, నగదు జమ కాలేదని తెలిసి నిరాశతో వెనుదిరగటం పరిపాటిగా మారింది. దీనిపై రైతు భరోసా కేంద్ర సిబ్బంది సమాధానం చెప్పలేక తల పట్టుకుంటున్నారు. డిసెంబర్‌లో వచ్చిన మిచౌంగ్ తుఫాన్ తాకిడికి తంగేడుమల్లి, మక్కెనవారి పాలెం, కొమ్మాలపాడు, మిన్నేకల్లు, బండివారి పాలెం, పత్తేపురం, అడవిపాలెం, కుందుర్రు, పాత మాగులూరు, వెల్లలచెరువు, పుట్టావారి పాలెం గ్రామాల్లో వ్యవసాయం, ఉద్యానవన పంటలు 6200 ఎకరాల్లో దెబ్బతిన్నాయని అధికారులు ప్రాథమిక నష్టం కింద అంచనా వేశారు. పంట నష్టపోయిన 409మంది రైతులను గుర్తించి వారికి పెట్టుబడి రాయితీ కింద రూ.33లక్షల సాయం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. బటన్ నొక్కి 25రోజులు అవుతున్నా నేటికీ డబ్బు జమ కాలేదు. పంట నష్ట పరిహారం చెల్లింపులో జాప్యంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నగదు జమ అయ్యేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

చెన్నై వెళ్లి పింఛన్ అందజేత

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అనారోగ్యంతో బాధపడుతూ చెన్నైలోని ప్రైవేట్ వైద్యశాల్లో చికిత్స పొందుతున్న బాలుడికి ఐదు నెలలుగా పెన్షన్ అందజేసి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మానవత్వం చాటుకున్నారు. మండలంలోని ఇసుక దర్శి గ్రామానికి చెందిన దగ్గుబాటి నాగ రాజు కుమారుడు 12 ఏళ్ల గణేష్ స్థానిక జెడిపి ఉన్నత పాఠశాల్లో 7వ తరగతి చదువుతున్నాడు. గత కొద్ది నెలలుగా తలసేమియా వ్యాధితో బాధ పడుతున్నాడు. గుంటూరు, విజయవాడ వంటి పట్టణాల్లో చికిత్స అందించినప్పటికీ వ్యాధి నయం కాకపోవడంతో మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని క్రోమ్ సెంటర్‌లో ని రేళ్ల ఇన్స్టిట్యూట్ ఆఫ్ బయో టెక్నలాజి మెడికల్ సైన్స్ కళాశాల నందు జీన్స్ మార్పిడి చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో ఇసుక దర్శిలోని సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శేషుబాబు గత ఐదు నెలలుగా గణేష్కు మంజూరైన పెన్షన్ రూ.10 వేల నగదును తన సొంతఖర్చులతో చెన్నై వెళ్లి హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్న బాలునికి అందజేస్తూ మానవత్వం చాటుకుంటున్నాడు.


పెన్షన్ అందజేస్తున్న ఎం శేషుబాబు

అంగన్‌వాడీ కేంద్రాల్లోనే విద్యకు పునాది

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్‌వాడీ కేంద్రాల్లోనే చిన్నారుల విద్యకు పటిష్టమైన పునాదులు వేయాలని సిడిపిఒ బి శైలజ అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. పట్టణంలోని రెండో సెక్టర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ (ఈసిసిఈ), ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూకెజీ విద్య పూర్తి చేసిన చిన్నారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. చిన్నారులు గ్రాడ్యుయేషన్ డ్రెస్సులను ధరించి చూపరులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శేషు కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, సీతాదేవి పాల్గొన్నారు.


చిన్నారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న అంగన్‌వాడీలు

నాగులపాడు ఉపసర్పంచి వరలక్ష్మి రాజీనామా

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని నాగులపాడు ఉప సర్పంచ్ మంగమూరి వరలక్ష్మి శ్రీనివాసరావు ఎంపిడిఒ జివి సత్యనారాయణను శనివారం కలిసి వ్యక్తిగత కారణాలతో తన ఉప సర్పంచ్ పదవికి, 8వ వార్డ్ మెంబర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తన రాజీనామా లేఖను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సర్పంచ్ ఎన్నికల్లో అధికార వైసిపికి చెందిన వ్యక్తికి మూడు సంవత్సరాలు సర్పంచ్‌గా, ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తికి మరో రెండేళ్ళ సర్పంచి పదవి అన్నట్లుగా రాజీ చేశారని తెలిపారు. ఆ రాజీ మేరకు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ నెంబర్లను ఇరు పార్టీల నాయకులు ఏకగ్రీవం చేసుకొని ఎన్నుకున్నారని తెలిపారు. అధికార పార్టీకి చెందిన మంగమూరి రాజ్యలక్ష్మి మూడేళ్ళ సర్పంచ్‌గా కొనసాగేలా అవకాశం కల్పించి ఎన్నుకున్నారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన మంగమూరి వరలక్ష్మి శ్రీనివాసరావును మిగిలిన రెండేళ్ళ సర్పంచ్‌గా కొనసాగేలా ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఇరు పార్టీ పెద్దల అంగీకార ఒప్పందం మేరకు ముందుగా జరిగిన ఒప్పందం ప్రకారం జరగలేదని, అందుకే మనస్థాపానికి గురై వ్యక్తి గత కారణాలతో తన ఉప సర్పంచ్ పదవికి, వార్డ్ మెంబర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

జగనన్నతోనే పేదలకు సంక్షేమం : హనిమిరెడ్డి

ప్రజాశక్తి - అద్దంకి

వైసిపి, జగనన్నతోనే సంక్షేమ పథకాలు అమలవుతాయని వైసిపి అభ్యర్థి పానెం చిన్నహనిమిరెడ్డి అన్నారు. మండలంలోని సింగరకొండ పాలెం గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామంలో ప్రజలు స్వాగతం పలికారు. గ్రామస్తులను ఆయన పలకరించి ఓట్లు అడిగారు. పేదవాడికి మంచి జరగాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా వైసిపిని గెలిపించాలని కోరారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకి అండగా ఉంటానని అన్నారు. ఐక్యంగా పనిచేయాలని కోరారు.


ఎన్నికల ప్రచారంలో హనిమిరెడ్డి


వైసిపిలో చేరిన వారితో హనిమిరెడ్డి

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని కొత్తమల్లాయపాలెం గ్రామానికి చెందిన 10కుటుంబాలు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసిపిలో శనివారం చేరారు. ఈ సందర్భంగా వారికి వైసిపి అభ్యర్థి పానెం చిన్నహనిమి రెడ్డి వైసిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసిపిలో చేరిన వారిలో అబ్బారెడ్డి పార్థసారధి, జూపల్లి వీరాంజనేయులు, కొండూరి హనుమంతరావు, జూపల్లి అప్పయ్య, నేరెడుపల్లి నరసింహారావు, లేమాటి వీరాంజనేయులు, జూపల్లి శ్రీనివాసరావు ఉన్నారు. గుంటుపల్లి గ్రామానికి చెందిన మద్దినేని రామారావు, ఉప్పలపాటి రామకృష్ణ వైసిపిలో చేరారు. వైసిపి నాయకులు, గ్రామ సర్పంచ్ మాదాల కృష్ణకుమారి, శివన్నారాయణ, గుంటుపల్లి వైసిపి యువ నాయకులు మద్దినేని అశోక్ బాబు ఉన్నారు.


ఎన్నికల ప్రచారంలో ఎంఎల్‌ఎ కోన రఘుపతి

సంక్షేమమే జగన్ ధ్యేయం

ప్రజాశక్తి - కర్లపాలెం

పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక వ్యక్తి సిఎం జగన్మోహన్ రెడ్డి అని ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. మండలంలోని దమ్మనవారిపాలెం, బుద్దం, పెద్ద గొల్లపాలెం పంచాయతీల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసిపి ప్రభుత్వమేనని అన్నారు. మళ్లీ వైసిపి ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలవుతాయని అన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు లబ్ధి చేకూరినయో, లేదో ఆలోచించుకొని ఓటు వేయాలని కోరారు. ఈనెల 19న తను నామినేషన్ వేసే సందర్భంగా ప్రతి ఒక్కరూ హాజరై తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఏడుకొండలు, ఎంపీపీ యారం వనజ, ఉపాధ్యక్షులు సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు, సర్పంచులు నాని పాల్గొన్నారు.


చలివేంద్రం ప్రారంభించిన ఆర్డిఓ హేలా షారోన్

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆర్డీఓ హేలా షారోన్ సూచించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం, గుల్లపల్లి కోటి సెంటర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆమె శనివారం ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు పంచాయతీ, రెవెన్యూ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకొని నిరంతరాయంగా ప్రజలకు మంచినీటి సదుపాయాన్ని కల్పించాలని చెప్పారు. ప్రధాన కూడళ్లలో ప్రభుత్వ, దాతల సహకారంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. తహశీల్దారు బ్రహ్మయ్య, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, పంచాయతీ కార్యదర్శులు విజయబాబు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

ఆబోతు విమలమ్మ కుటుంబీకులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని దళిత నాయకులు దారా అంజయ్య కోరారు. తాళ్లూరు మండలం శివరాంపురం గ్రామానికి చెందిన ఆబోతు విమలమ్మ భర్త వెంకటేశ్వర్లు, అతని కుటుంబ సభ్యులకు చెందిన పొలం మోదేపల్లి గ్రామ పంచాయితీలో 372/11 సర్వేనంబర్లో ఉన్న 19సెంట్ల వ్యవసాయ భూమి వివాదంలో ఆబోతు విమలమ్మ వేసుకున్న జొన్న పంటను అదే గ్రామానికి చెందిన ఆలోకం హరిబాబు, ఆలోకం చిన్నమ్మాయి, ఆలోకం రామచంద్రయ్య, ఆలోకం శివయ్య అనువారు వేసుకున్న పంటను ఫిబ్రవరి 20న ట్రాక్టర్‌తో వచ్చి (రొటవేటర్) ధ్వంసం చేసి, కులం పేరుతో తిట్టి, దౌర్జన్యం చేశారని పేర్కొన్నారు. ఆ సంఘటనపై మార్చి 4న అద్దంకి పోలీస్ స్టేషన్లో 90/24 నంబర్‌తో ఎస్సీ ఎస్టీ కేసుగా నమోదు చేశారని తెలిపారు. ఈ ఘటనపై చీరాల డిఎస్పి బేతపూడి ప్రసాద్ శనివారం సంఘటన స్థలానికి వచ్చి ధ్వంసం చేసిన జొన్న పైరు వేసిన పొలం పరిశీలించారు. సాక్షులను పిలిపించి జరిగిన ఆస్తి నష్టం విలువ తెలుసుకున్నారు.



బాధితులతో మాట్లాడుతున్న డిఎస్‌పి బి ప్రసాద్

ఎవరు దాడి చేసిన వారి వివరాలు ఫిర్యాదు చేసిన ఆబోతు విమలమ్మ, ఆమె కుటుంబ సభ్యులు, సాక్షుల నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ధారా అంజయ్య డీఎస్పీతో మాట్లాడుతూ మార్చి 11న వారు వేసుకున్న జొన్న పంటను అక్రమంగా పొలం కాజేయలనే కుట్రతో ఎస్సీలను అక్కడ లేకుండా చేయాలని, వారిపై దాడి చేసి దూషించినట్లు తెలిపారు. పొలంలోకి తాను వెళ్లానంటు గత డిఎస్పి దగ్గర ఒప్పుకున్న ఆలోకం హరిబాబు మరోసారి కుట్రపూరితంగా పోలీసు, చట్టం తనను ఏమి చేయలేవంటూ పంట ధ్వంసం చేసి దాడికి పాల్పడినట్లు, సాక్షులను తిట్టి దౌర్జన్యం చేసిన ఆలోకం హరిబాబు అతని ముఠాను అరెస్టు చేయాలని ధారా అంజయ్య డిఎస్‌పిని కోరారు. ఈ సందర్భంగా దళిత నాయకులు కాకుమాను రవి తదితరులు ఉన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు అన్నా, కుందురు

సిఎం సభ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - పొదిలి, కొనకనమిట్ల

నేడు పొదిలికి రానున్న సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 'మేమంతా సిద్ధం బస్సుయాత్ర' బహిరంగ సభల ఏర్పాట్లపై గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు, మార్కాపురం ఎంఎల్ఎ కుందూరు నాగార్జునరెడ్డి పరిశీలించారు. మండలంలోని దొనకొండ అడ్డరోడ్డువద్ద ఆదివారం సాయంత్రం జరుగు బహిరంగ సభ, పార్కింగ్ వసతిపై నాయకులతో సమావేశం నిర్వహించారు. సభ విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కష్టర్ల వారీగా నాయకుల నియామకం చేశారు. సభకు హాజరయ్యే కార్యకర్తలు, ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని అన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి వసతి కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. వీలైనన్ని ఎక్కువ ప్రాంతాల్లో నీటిని ఏర్పాటు చేయాలని చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఆ కార్యక్రమం పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు.



కౌన్సిల్ సమావేశంలో ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు

అలా వెళ్లారు.. ఇలా వచ్చారు..

ప్రజాశక్తి - చీరాల

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ శ్రీనివాసరావు అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం నిర్వహించారు. సభ్యులు హాలులోకి వచ్చిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే అజెండాలోని అంశాలను ఆల్ పాస్ అంటూ ముగించారు. ఇది చూసిన కొంత మంది సభ్యులు అవాక్కయ్యారు. అజెండాలోని 13 అంశాలను సభ్యులు చదవకుండానే ఒకరిద్దరు కౌన్సిలర్లు ఆల్ పాస్ అంటూ ప్రకటించారు. ఛైర్మన్ కూడా సభ్యులకు అనుకూలంగా అల్పాస్ అంటూ సభ ముగించారు. మరి కొంతమంది సభ్యులు సమావేశం అప్పుడే ముగిసిందేమిటని ఆశ్చర్యానికి గురైయ్యారు. పట్టణ ప్రజల సమస్యలు చర్చించేందుకు అవకాశం ఉంటే బాగుండేదని చర్చించుకున్నారు. గతంలోనే అనేక సందర్భాల్లో ఆల్‌పాస్ అంటూ సమావేశం ముగించారు. దీనిపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు.

'ఎస్‌సి, ఎస్‌టి' కేసుల్లో రిలీఫ్ ఉద్యోగాలివ్వాలి

కలెక్టర్‌ను కోరిన దళిత నేత నీలం నాగేంద్రరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార, హత్య కేసుల్లో రిలీఫ్ ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని కలెక్టర్ దినేష్ కుమార్‌ను దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మూడు నెలల్లో హత్య, అత్యాచారం కేసుల్లో రిలీఫ్, ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉన్నా, సంవత్సరాలు గడిచినా కోడూరి శాంతి, దేవరంపాటి రత్తమ్మ, మొలతోటి వెంకట్రావు హత్య కేసులతో పాటు, కోట పేరయ్య బలవన్మరణం కేసులో రిలీఫ్, ఎంప్లాయిమెంట్, మంత్లీ పెన్షన్ మంజూరు చేయలేదన్నారు. మార్చి 6న కలిసి రిలీఫ్ ఫైళ్ళ క్లియరెన్స్‌పై మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. కలెక్టర్ హామీ ఇచ్చి నెల రోజులు అవుతున్నా ఒక్క కేసులో కూడా రిలీఫ్ మంజూరు చేయలేదన్నారు. రిలీఫ్ ఫైళ్లను త్వరగా క్లియర్ చేయాల్సిందిగా డిఆర్‌ఓకు చెప్పానన్నారని, ఒక్క ఫైల్ కూడా క్లియర్ కాలేదన్నారు. సి సెక్షన్ సూపరింటెండెంట్‌తో మాట్లాడితే, ఫైల్స్ ప్రాసెస్‌లో ఉన్నాయని చెప్పారని, డిఆర్‌ఓను కలిస్తే అదే విషయం చెబుతున్నారని అన్నారు. జిల్లాకు రూ.5కోట్ల రిలీఫ్ నిధులు రావాల్సి ఉందని తెలిపారు. మూడు నెలల క్రితం వచ్చిన రూ.కోటి నిధుల నుంచి ఒక్క రూపాయి కూడా బాధితులకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. తాళ్లూరు, మద్దిపూడి, దర్శి, మార్కాపురం, చీమకుర్తి పోలీస్ స్టేషన్లలో నమోదైన ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార కేసుల్లో బాధిత మహిళలకు రిలీఫ్, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణం ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, చర్మకారుల డబ్బు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంద్రాజుపల్లి ఆంజనేయులు మాదిగ, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్య ఉన్నారు.

అధికారంలోకి వస్తే రూ.4 వేల పింఛన్

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టిడిపి కూటమి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. నగరం మండలం పెద్దవరం, తోటపల్లి, నిజాంపట్నం మండలం బొర్రవారిపాలెం, రేపల్లె మండలం గుడికాయలంక గ్రామాల్లో ఆయన శనివారం సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రజలు, మహిళలు, బారులు తీరు అనగానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి, అక్రమాలతో పాటు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వాలంటరీలను తన సొంత పార్టీ మనుషులు అంటూ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ వాలంటీర్లను విధుల నుంచి దూరం చేసిందని చెప్పారు. శవ రాజకీయాలకు అలవాటు పడిన జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు ఫిర్యాదుతో వాలంటీర్లను తీసివేసారని అవ్వ, తాతలను నమ్మించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అవ్వ, తాతలకు పింఛన్ అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగానే ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ మొత్తం రూ.4వేలకు పెంచుతామిన తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి బకాయలు రూ.3వేలు, జులై నెల్లో వచ్చే రూ.4వేలు పింఛన్ కలిపి రూ.7వేలు పింఛన్ను జులైలో ఇస్తామని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను, బిసి డిక్లరేషన్ ద్వారా అమలయ్యే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఆడబిడ్డ నిధి కింద 18ఏళ్ళు నిండిన మహిళలకు నెలకు రూ.1500, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15వేలు, ఇంటింటికి తాగునీటి పథకం ద్వారా సురక్షిత తాగునీరు ఇస్తామని అన్నారు. ప్రతి రైతుకు ఏటా రూ.20వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. యువగళం నిది కింద నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. మండలంలోని గుడ్డికాయలంక గ్రామంలో మాజీ ఎంపీటీసీ యరగళ్ళ వీరయ్య ఆధ్వర్యంలో వందమంది మత్స్యకారులు టిడిపిని చేరారు. వీరికి సత్యప్రసాద్ టిడిపి కండవాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రజలు టిడిపిలో చేరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంతాన్ని మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు, నాయకులు తాత ఏడుకొండలు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, ధర్మ తేజ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ సత్యప్రసాద్



టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సిఐ

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఎన్నికల నియమావళిని ననుసరించి రహదారులపై ప్రయాణించే వాహనాలనే కాకుండా అన్ని మార్గాల్లో ప్రయాణించే వాహనాలను నిశితంగా తనిఖీలు జరపాలని సిఐ కె నరసింహారావు సిబ్బందికి సూచించారు. మండలంలోని అద్దంకి, నార్కెట్‌పల్లి జాతీయ రహదారిపై ఉన్న ఏల్చూరు టోల్ ప్లాజా వద్ద వాహనాలు శనివారం తనిఖీ చేశారు. బల్లికురవ, సంతమాగులూరు మండలాల పరిధిలో అద్దంకి, నార్కెట్ పల్లి రహదారి, గుంటూరు, కర్నూలు రహదారులతోపాటు పల్నాడు, ప్రకాశం జిల్లాల సరిహద్దుల్లోనూ తనిఖీలు చేయాలని సూచించారు. అన్ని మార్గాలపై నిఘా ఉంచాలని చెప్పారు. వాహన తనిఖీల రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. తనిఖీల్లో ఎస్ఐ పి సురేష్ పాల్గొన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

పర్చూరు : సిఐ సీతారామయ్య, ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో శనివారం వాహనాలు తనిఖీ చేశారు. శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని కోరుతూ అన్నంబొట్లవారిపాలెంలో కవాతు నిర్వహించారు. ఏదుబాడు, ఇనగల్లు గ్రామాల్లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఎస్ఐ తెలిపారు.

ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజల సౌకర్యార్థం స్థానిక గుంటూరు రోడ్డులోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చెవి, ముక్కు, గొంతు, చిన్న పిల్లల విభాగాల్లో నెల రోజులు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని శ్రీరామ్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ కీళ్లమార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీ తెలిపారు. చెవి, ముక్కు, గొంతు విభాగంలో ప్రముఖ ఇఎన్‌టి వైద్యులు డాక్టర్ నడికట్టు మౌనికరెడ్డి, చిన్న పిల్లల విభాగంలో పిడియాట్రీషియన్ డాక్టర్ కుట్టుబోయిన వెంకటేష్ అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షించి తగిన సలహాలు, సూచనలు ఇస్తారని అన్నారు. ఈ రెండు విభాగాల్లో ఏప్రిల్ నెల మొత్తం ఓపి ఉచితంగా చూసి, అవసరమైన వారికి పరీక్షలు రాయితీపై చేస్తామన్నారు. ఈ విభాగాల్లో సలహాలు, సందేహాల కోసం వైద్యులను 81848 28282 నెంబర్‌ను సంప్రదించాలని అన్నారు.

ఓటర్లకు అన్ని వసతులూ కల్పించండి

ప్రజాశక్తి - సంతనూతలపాడు

ఓటర్లకు, పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సంయుక్త కలెక్టర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్ గోపాల కృష్ణ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎస్ఎస్ఎన్ కాలేజీలో నాలుగు మండలాల ఎంపిడిఒలు, తహశీల్దార్లు, బిఎల్ఒలు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రంలో ర్యాంపు, టాయిలెట్లు, విద్యుత్తు, ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని అన్నారు. వికలాంగులు, 85ఏళ్లు పైబడిన వృద్ధులకు హెూం ఓటింగ్ సదుపాయం కల్పించడానికి వివరాలు సేకరించాలన్నారు.

కలెక్టర్ హామీతో దీక్ష విరమణ

- గత 27 రోజులుగా గోవిందమ్మ రిలే నిరాహార దీక్షలు
- నిమ్మరసం ఇచ్చి విరమింపజేసిన యూనియన్ నాయకులు


నిమ్మరసం ఇచ్చి.. దీక్షను విరమింపజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మద్దిపాడు

రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో అర్హత ఉన్నా ప్రమోషన్ కోసం గత 27 రోజులుగా దీక్ష చేస్తున్న అంగన్వాడీ ఆయా కలెక్టర్ హామీతో దీక్షను విరమించింది. మండల కేంద్రమైన మద్దిపాడులోని దీక్షా శిబిరం వద్ద అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి అన్నపూర్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, అంగన్వాడీ యూనియన్ మద్దిపాడు ప్రాజెక్టు కార్యదర్శి ధనలక్ష్మి శనివారం నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహార దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ సంతనూతలపాడు మండలం గుమ్మనంపాడు పంచాయతీ బొడ్డపాటివారిపాలేనికి చెందిన గంగవరపు గోవిందమ్మకు అర్హత ఉన్నా అంగన్వాడీ టీచర్గా ప్రమోషన్ ఇవ్వడం లేదన్నారు. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన గోవిందమ్మ ఆయా, టీచరుగా రెండు పనులూ చేస్తుందన్నారు. అయినా ఆమెకు టీచరుగా ప్రమోషన్ ఇవ్వడంలో అధికారులు జాప్యం చేశారని అన్నారు. ఐదు సంవత్సరాలుగా సంబంధిత శాఖ అధికారులు చుట్టూ తిరిగిన పట్టించుకోకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో మద్దిపాడులో మార్చి 11 నుంచి రిలే నిరాహార దీక్షలకు కూర్చుందన్నారు. గత 27 రోజులుగా దీక్షలు చేస్తున్న నేపథ్యంలో అధికారులు ఒక్కొక్కరుగా స్పందించి ఫైల్పై సంతకాలు చేశారన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ స్పందించి ఆమెకి ప్రమోషన్ ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. ఎలక్షన్ కోడ్ ఉన్న నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీకి లేఖ రాశామని వారు ఇవ్వమంటే వెంటనే ఉద్యోగం ఇస్తామని, లేకపోతే ఎన్నికల అయిన వెంటనే గోవిందమ్మకు ప్రమోషన్ ఇస్తామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో దీక్షను విరమింపజేస్తున్నట్లు అన్నపూర్ణ తెలిపారు. దీక్షలు విరమింపజేసిన వారిలో సిఐటియు నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి ఉన్నారు.

ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దు: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పి వకుల్జిందాల్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాలలో కవాతు నిర్వహిస్తున్నారు. ఎస్పి మాట్లాడుతూ గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పికెట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అధికారంలోకి వస్తేనే మంచి రోజులొస్తాయి..

టిడిపి చీరాల అభ్యర్థి ఎంఎం.కొండయ్య


ఎన్నికల ప్రచారంలో ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని టిడిపి నియోజకవర్గ అభ్యర్థి ఎంఎం.కొండయ్య అన్నారు. శనివారం ఎన్నికల ప్రచార కార్యక్రమం చీరాల పట్టణంలో ఆంధ్రరత్న రోడ్డు, కూరగాయల మార్కెట్ వద్ద వాణిజ్య వ్యాపారులకు అభివాదం చేస్తూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను బీసీ డిక్లరేషన్ను వివరిస్తూ తెలుగుదేశంనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు. నియోజకవర్గంలో టిడిపి గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు మామిడిపాక హరిప్రసాద్, యువ గౌరీ అమర్నాథ్, బిజెపి నాయకులు మువ్వల వెంకటరమణ, పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, జనసేన వీర మహిళ కారంపూడి పద్మిని, కొండ్రు రత్నబాబు, భాగ్యలక్ష్మి, గుమ్మ వెంకటేష్, నరాల తిరుపతి రాయుడు, శ్రీరామ్ రమేష్, న్రా తిరుపతయ్య, బుర్ల రోశయ్య, మల్లికార్జున, కర్పూరపు సుబ్బలక్ష్మి, పఠాన్ ఆయుబ్ ఖాన్, పాకంలో సత్యం, గరికిన చిన్న పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలను

తాకట్టు పెట్టిన పార్టీలను ఓడిద్దాం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతూ దేశ సంపదను దోచుకుంటున్న బిజెపి ప్రభుత్వానికి మద్దతు పలికిన టిడిపి, జనసేన, వైసిపిలను ఓడించి.. ఎన్నికల్లో ఆ పార్టీలకు బుద్ధి చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి అన్నారు. శనివారం పట్టణంలోని పేరాల పార్టీ కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ సభ్యులు,సానుభూతి పరులు జనరల్ బాడీ సమావేశం పార్టీ అధ్యక్షులు ఎం వసంతరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగహక్కులపై దాడి చేస్తూ ఆంధ్రరాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని ఓడించాలన్నారు. రాష్ట్రంలో వంట గ్యాస్, విద్యుత్, చెత్త పన్ను, ఇంటిపన్నుల పెంపు పాపం బిజెపి, వైసిపి ప్రభుత్వాలదేనన్నారు. బిజెపితో జతకట్టి తెలుగుదేశం, జనసేనలు ఈ పాపంలో వాటాదారులయ్యాయని పేర్కొన్నారు. బిజెపి నమ్మకద్రోహాన్ని ఎదుర్కోవడానికి కమ్యూనిస్టులు అసెంబ్లీలో ఉండాలన్నారు. ఆంధ్రరాష్ట్ర ప్రజావాణిని అసెంబ్లీలో వినిపించడానికి సిపిఎంను మరియు ఇండియా వేదికని గెలిపించాలని పిలుపునిచ్చారు. సీపీఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్కు, అమరావతి ప్రాంతానికి మోడీ సర్కార్ తీరని ద్రోహం చేసిందన్నారు. ప్రజలకు అండగా కమ్యూనిస్టులు, సిపిఎం, ఇండియా వేదిక నిలబడతాయన్నారు. నిత్యం ప్రజాసమస్యలపై పోరాటం సిపిఎం మాత్రమే చేస్తోందన్నారు. ప్రజాఉద్యమాన్ని బలపరిచి సిపిఎంకు మద్దతుగా నిలవాలన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు ఎన్ బాబురావు, పి కొండయ్య,ఎం వసంతరావు, పలువురు నాయకులు, యువకులు పాల్గొన్నారు.–

విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యం

- పేద విద్యార్థులకు 30 శాతం ఉచిత విద్య
- ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థల చైర్మన్ యల్లటూరి


రామకృష్ణారెడ్డి


ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'ఎస్ఎస్ఎన్ తోడుంటే సక్సెస్ మీ వెంటే' అనే నినాదంతో గత 38 సంవత్సరాలుగా విద్యార్థులు, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థల ఛైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి, డైరెక్టర్–కమ్–ప్రిన్సిపల్ వై.సత్యనారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కోర్సులు, సరికొత్త విద్యా విధానాలతో ముందుకు సాగిపోతున్న విద్యాసంస్థ ఎస్.ఎస్.ఎన్. అని తెలియజేశారు. ప్రతి సంవత్సరం తమ విద్యార్థులు సాధిస్తున్న ఫలితాలు, ర్యాంకులు, బంగారు పతకాలు, యూనివర్సిటీ స్థాయిలో 11 సార్లు ఉత్తమ కళాశాల అవార్డులు సాధించినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలోనే రెసిడెన్షియల్ విధానానికి శ్రీకారం చుట్టి తల్లిదండ్రుల అభిప్రాయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ విద్యాసంవత్సరం నుండి పేద, మెరిట్ విద్యార్థులకు ఉచిత విద్యను అందించడానికి ముందుకు వస్తోందన్నారు. అన్ని గ్రూపులలో 802 సీట్లు ఉండగా తాము ప్రవేశపెట్టిన 30 శాతం ఉచిత విద్యలో 240 సీట్లను 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు కేటాయిస్తున్నామన్నారు. లాయర్పేట ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాలలో ఎం.పి.సి., బైపిసి, సిఇసి గ్రూపులలో 700 సీట్లు ఉండగా 210 సీట్లు ఉచిత విద్యకు కేటాయిస్తున్నామని వారు తెలిపారు. జిల్లాలోని తల్లిదండ్రులు ఎస్ఎస్ఎన్ విద్యా సంస్థల అందిస్తున్న ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

281 బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి శనివారం చిలంకూరు గ్రామ రైతులు వేలం కేంద్రానికి 1170 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 889 బేళ్ల కొనుగోళ్లు జరిగాయి. వివిధ కారణాలతో 281 బేళ్లను తిరస్కరించారు. అత్యధిక ధర కిలో రూ.236 పలకగా అత్యల్ప ధర రూ.220 పలికింది. సరాసరి కిలో ధర 229.87 రూపాయలు పలికింది. వేలంలో 24 కంపెనీలు పాల్గొన్నాయి. వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం.రవికాంత్ వేలాన్ని నిర్వహించారు.


టిడిపిలోకి ఆహ్వానిస్తున్న జనార్దన్

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని వివిధ డివిజన్లకు చెందిన వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక దామచర్ల జనార్దనరావు నివాసంలో 48వ డివిజన్ కు చెందిన వైసిపి నాయకులు, అడ్వకేట్ దండూరి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ నాగరాజు, 9వ డివిజన్ కు చెందిన వైసిపి యువత కందుల కోటి, చల్లా స్టాలిన్, కడియం స్టాలిన్, షేక్ రజాక్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దనరావు సమక్షంలో పార్టీలో చేరారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు, అనుచరులు సుమారుగా 25 మంది అనుచరులు పార్టీలో చేరగా దామచర్ల జనార్దనరావు పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం శాయశక్తులా పనిచేయాలని దామచర్ల కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు అసెంబ్లీ పరిశీలకులు ఇనుకొండ సుబ్రహ్మణ్యం, తమ్మిశెట్టి రమాదేవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటికి కటకట.!

పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వడ గాల్పులకు ప్రజలు బయటకు వచ్చేందుకు సంశయిస్తున్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో చాలా చోట్ల ప్రజానీకం తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఇంటింటికీ కుళాయి కాదు కదా గ్రామాలకే తాగునీరు లేని పరిస్థితులు నెలకొన్నాయి. మెట్ట ప్రాంత భూముల్లో జీవాలకు మేత లేక, నీరు లేక వాటిని తీసుకొని వలసలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. వడ గాల్పులు పెరుగుతున్న క్రమంలో ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం వేసవిలో పగటి ఉష్ణోగ్రతలు 47 నుంచి 48 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. వడగాల్పులు పెరిగితే పశువులు మతి చెందే అవకాశం ఉన్నందున మరణాల నివారణపై చర్యలు తీసుకోవాలి. పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. తాగునీరు లేని గ్రామాలకు టాంకర్ల ద్వారా తాగునీరు అందించే ఏర్పాట్లు చేయాలి. సాగర్ కుడి కాలువ ద్వారా, కృష్ణా కాలువ, కొమ్మమూరు కాలువల ద్వారా రెండు రోజుల్లో నీరు విడుదల కానుంది. ఈ నీటితో జిల్లాలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులన్నీ నింపాలి.



ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా పింఛన్ల పంపిణీ వద్దని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. దీంతో ప్రభుత్వం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సచివాలయం సెక్రటరీల ద్వారా ఆయా సచివాలయాలలో పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకుంది. వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లను ఇంటి వద్దకు వెళ్లి ఇవ్వాల్సి ఉండగా ఆ దిశగా చర్యలు లేవు. పింఛన్లను ఇస్తామన్న రోజు దీనికి సంబంధించిన నగదు సాయంత్రం వరకు రాకపోవడంతో ఉదయం నుండి వృద్ధులు, వికలాంగులు పింఛన్ కోసం పడిగాపులు కాశారు. పలు సచివాలయాలలో సర్వర్లు పనిచేయక లబ్దిదారుల వేలిముద్రలు పడక ఇబ్బందులు పడ్డారు. ఫించన్ అంశాన్ని వైసిపి, టిడిపిలు తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు చేయడంతో మధ్యలో పింఛన్దారులు అగచాట్లు పడ్డారు.

ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించడమే కాకుండా జిల్లాలో శాంతిభద్రతల వైఫల్యానికి కారకులుగా ఎన్నికల కమిషన్ భావించడంతో ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గరుడ్ సుమిత్ సునీల్ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ చాలా మంది రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులకు నియమావళి పట్టడం లేదు. యథేశ్ఛగా కోడ్ను ఉల్లంఘిస్తున్నారు. రెండు జిల్లాల్లోని పలువురు నేతలకు అధికారులు ఇప్పటికే నోటీసులు ఇవ్వడం జరిగింది. కొన్ని చోట్ల పోలీసులు న్యాయస్థానం నుండి అనుమతి తీసుకుని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసులు నమోదు చేస్తున్నారు.

పోలీస్ యంత్రాంగం యావత్తూ ఎన్నికల హడావిడిలో ఉంటే టంగుటూరు ఎస్సై ఏ నాగేశ్వరరావు రూ.70 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడటం సంచలనమైంది. అధికారులు పలు పనుల కోసం తమ వద్దకు వస్తున్న వారిని నగదు డిమాండ్ చేయడం ఆ మొత్తాలు చెల్లించలేక బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించడం ఇటీవల పెరిగింది. ఓ వైపు ఏసీబీ అధికారుల దాడులు పెరుగుతున్నా.. మరో వైపు లంచావతారులు మాత్రం వారి పని చేసుకుంటూ పోతున్నారు.

సాధారణ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 18 నుంచి ప్రారంభం కానుంది. మే 13వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు 120 శాతం ఈవీఎం యంత్రాలు సిద్ధంగా ఉంచారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటి వద్ద వెబ్ కాస్టింగ్, అబ్జర్వర్ నిఘా ఉంచారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేయడానికి ప్రతి మండలానికి 9 టీముల చొప్పున ఏర్పా టు చేశారు. జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు, ఫ్లయింగ్ స్క్వాడ్, సెక్టార్ అధికారుల టీంలు నియమించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద కేసులు నమోదు చేస్తున్నారు. బాపట్ల జిల్లాలో కోడ్ ఉల్లంఘించిన తొమ్మిది మంది వాలంటీర్లు, నలుగురు కాంట్రాక్ట్ ఉద్యోగులు, మరో ఇద్దరు ఎండియు వాహనాల నిర్వాహకులను విధుల నుంచి తొలగించారు. సి-విజిల్ యాప్ కింద వస్తున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిస్తున్నారు. ఫిర్యాదు వచ్చిన కేవలం 100 నిమిషాల్లోనే వాటిని పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకుంటున్నారు. మద్యం కొనుగోలు, అమ్మకాలపై నిరంతర పరిశీలన చేస్తున్నారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా